www.eenadupratibha.net

# టీఎస్‌పీఎస్సీ

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్/ సెక్షన్ ఆఫీసర్ మోడల్ పేపర్

### పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్

**సమయం: 1 గం. 30 ని.** | **మొత్తం ప్రశ్నలు: 100** | **మార్కులు: 100**

**1.** గోదావరి నదిపై నిర్మించిన ఆసియాలోనే అతి పెద్దదైన 'విష్ణుపురి ప్రకల్ప్' ఎత్తిపోతల పథకం ఏ రాష్ట్రంలో ఉంది?

1) మహారాష్ట్ర 2) తెలంగాణ 3) ఆంధ్రప్రదేశ్ 4) కర్ణాటక

**2.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) విదేశీ వర్తక విధానం ద్వారా ఏర్పాటు చేసిన కొత్త పథకం – విశేష కృషి ఉపాధి యోజన

బి) ఏకీకృత వస్తుసేవల పన్ను (జీఎస్‌టీ) రాజ్యసభ 2016 ఆగస్టు 3న ఆమోదించింది.

పై వాక్యాల్లో సరైనవి

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి 4) ఎ, బి సరైనవి కావు

**3.** కిందివాటిలో జీఎస్‌టీ పరిధిలోకి వచ్చే వస్తు సేవ ఏది?

1) పెట్రోలు, డీజిల్, సహజవాయువు 2) ముడి సరకులు, మద్యం

3) నిత్యావసర వస్తువులు 4) విమాన ఇంధనం

**4.** కిందివాటిలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాపనుల కార్యక్రమంగా ప్రపంచ బ్యాంకుతో గుర్తింపు పొందిన కార్యక్రమం ఏది?

1) గ్రామీణ ఉపాధి హామీ పథకం

2) మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

3) గ్రామీణ ఆవాస్ యోజన

4) ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన

**5.** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి తన భక్తుడు ప్రహ్లాదుడికి అభయం ఇస్తున్నట్లుగా ఉన్న చిత్రంతో కూడిన స్టాంపును ఇటీవల ఏ దేశ ప్రభుత్వం విడుదల చేసింది?

1) అమెరికా 2) నేపాల్ 3) జర్మనీ 4) దక్షిణాఫ్రికా

**6.** బీజింగ్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ప్రపంచ పర్యాటక నగరాల సమాఖ్య (డబ్ల్యూటీసీఎఫ్) మండలిలో భారత్ నుంచి స్థానం పొందిన తొలి నగరం

1) బెంగళూరు 2) హైదరాబాద్ 3) కొచ్చి 4) అమరావతి

**7.** 2016, ఆగస్టు 12న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు కృష్ణా పుష్కరాలను ఎక్కడ ప్రారంభించారు?

1) గొందిముళ్ల పుష్కరఘాట్ 2) మట్టపల్లి పుష్కరఘాట్

3) బీచుపల్లి పుష్కరఘాట్ 4) రంగాపూర్ పుష్కరఘాట్

**8.** స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన నగరం

1) మైసూర్ 2) విశాఖపట్నం 3) చెన్నై 4) వరంగల్

**9.** ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషియానిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను హైదరాబాద్‌లో ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2007 2) 2008 3) 2009 4) 2010

www.eenadupratibha.net

**10.** సముద్ర విజ్ఞాన పరిశోధన కేంద్రం ఎక్కడ ఉంది?

1) గోవా 2) ముంబయి 3) దిల్లీ 4) కోల్‌కతా

**11.** 'సైక్లోన్' అనే ఇంగ్లిష్ పదం 'సైక్లోస్' అనే గ్రీకు పదం నుంచి ఆవిర్భవించింది. ఈ పదానికి అర్థం ఏమిటి?

1) తుపాను 2) పాముచుట్ట 3) ప్రకటన 4) పాముచుట్ట, ప్రకటన

**12.** ఇండియాలో ఏటా వచ్చే వరదల వల్ల సంవత్సరానికి ఎంతమంది నిరాశ్రయులు అవుతున్నారు?

1) 180 మిలియన్లు 2) 200 మిలియన్లు 3) 210 మిలియన్లు 4) 225 మిలియన్లు

**13.** సునామీలు తరచుగా ఏ కోస్తా ప్రదేశంలో వస్తాయి?

1) మలబార్ తీరం 2) రాణ్ ఆఫ్ కచ్

3) తూర్పు కోస్తా ప్రాంతం 4) గల్ఫ్ ఆఫ్ కంబాట్

**14.** అన్‌మోల్ ప్రచురణ సంస్థ ప్రచురించిన 'డిజాస్టర్ మేనేజ్‌మెంట్: రీసెంట్ అప్రోచ్' గ్రంథకర్త ఎవరు?

1) అరవిందకుమార్ 2) బి.నారాయణ సి) బి.సి.బోస్ డి) జగ్బీర్‌సింగ్

**15.** యూఎన్‌ఓ విపత్తు నిర్వహణ టీమ్ (యూఎన్‌డీఎంటీ) ఎక్కడి విపత్తుల వల్ల కలిగే సమస్యలను తీర్చడానికి బాధ్యత వహిస్తుంది?

1) ఆసియా 2) ఆఫ్రికా 3) ఉత్తర అమెరికా 4) ప్రపంచంలో ఎక్కడైనా

**16.** కిందివాటిలో విపత్తు నిర్వహణలో ఏది ఒక భాగం?

1) సంసిద్ధత 2) స్పందన 3) నివారణ 4) అన్నీ

**17.** ప్రపంచ విపత్తుల్లో వరదలు ఎంత శాతంగా ఉన్నాయి?

1) 25% 2) 30% 3) 35% 4) 40%

**18.** వాతావరణంలోని కొన్ని భాగాల్లో ఉపరితల వాయువ్యవస్థ లోపల అత్యధిక వేగంతో ఉండటాన్ని ఏమంటారు?

1) తుపాను 2) యాంటీసైక్లోన్ 3) జెట్‌స్ట్రీమ్ 4) సునామీ

**19.** 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో అత్యధిక జనసాంద్రత ఉన్న రాష్ట్రం ఏది?

1) కేరళ 2) బిహార్ 3) తెలంగాణ 4) మహారాష్ట్ర

**20.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) రైల్వే కోచ్‌ల తయారీ ఫ్యాక్టరీ కపుర్తలాలో ఉంది.

బి) భారతదేశంలో ఏర్పాటుచేసిన మొదటి రైల్వే జోన్ దక్షిణ రైల్వే జోన్.

**పై వాటిలో సరైనవి**

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి సరికావు 4) ఎ, బి సరైనవి

**21.** ఒక షెడ్యూల్డ్ బ్యాంకు ఆర్‌బీఐ వద్ద ఉంచాల్సిన కనీస నగదు నిల్వ (క్యాష్ రిజర్వ్) ఎంత?

1) రూ.5 లక్షలు 2) రూ.6 లక్షలు 3) రూ.10 లక్షలు 4) రూ.8 లక్షలు

**22.** లీడ్ బ్యాంక్ పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1968 2) 1969 3) 1970 4) 1971

**23.** దేశంలోని ప్రైవేటు రంగ బ్యాంకుల్లో అతిపెద్ద బ్యాంకు ఏది?

1) హెచ్‌డీఎఫ్‌సీ 2) ఐసీఐసీఐ 3) యాక్సిస్ బ్యాంకు 4) యస్ బ్యాంకు

**24.** భారత జాతీయ బీమా సంస్థలు కొన్ని సంప్రదాయేతర అంశాలకు కూడా బీమా సౌకర్యం కల్పిస్తున్నాయి. అవి ఏమిటి?

1) సమగ్ర పంటలు 2) పశుగణం 3) గుడిసెలు 4) అన్నీ

www.eenadupratibha.net

25. కిందివాటిలో అబ్దుల్ కలాం రచన ఏది?

1) గుజరాత్ సక్సెస్ స్టోరీ ఇన్ వాటర్ మేనేజ్‌మెంట్

2) నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ - ఎ లైఫ్ ఆఫ్ ఫ్లైట్

3) టర్నింగ్ పాయింట్స్: ఎ జర్నీ త్రూ ఛాలెంజెస్

4) ఇండియా శాస్త్ర - రిఫ్లెక్షన్స్ ఆన్ ఆన్ నేషన్ ఇన్ అవర్ టైమ్

26. బాస్ జలసంధి వేటిని వేరు చేస్తోంది?

1) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్ 2) టాస్మానియా - న్యూజిలాండ్

3) టాస్మానియా - ఆస్ట్రేలియా 4) ఏదీకాదు

27. కిందివాటిలో అతిపెద్ద బాక్సైట్ క్షేత్రం ఎక్కడ ఉంది?

1) వైపా (ఆస్ట్రేలియా) 2) ఈక్వెడార్ (దక్షిణ అమెరికా)

3) గ్రీన్‌లాండ్ (యూరప్) 4) కెనడా (ఉత్తర అమెరికా)

28. దేశంలోనే తొలి పొగాకు రహిత గ్రామం 'గరిపెమా' ఏ రాష్ట్రంలో ఉంది?

1) మిజోరాం 2) నాగాలాండ్ 3) కేరళ 4) తమిళనాడు

29. దిల్లీని కేంద్రపాలిత ప్రాంతంగా ఎప్పుడు చేశారు?

1) 1966, నవంబరు 15 2) 1965, నవంబరు 15

3) 1966, అక్టోబరు 15 4) 1965, అక్టోబరు 15

30. Poverty Gap Index (P.G.I.)ని ఎవరు రూపొందించారు?

1) గౌరవ్‌దత్ 2) మార్టిన్ రావాలియన్

3) గౌరవ్‌దత్, మార్టిన్ రావాలియన్ 4) మిన్హాస్

31. కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) ఉష్ణమండల చెర్నోజెమ్‌గా పేరు పొందిన నేలలు - ఎర్ర నేలలు

బి) ప్రపంచంలో అతి పెద్ద సారవంతమైన డెల్టాను ఏర్పరిచిన నదులు - గంగా, బ్రహ్మపుత్ర

**పై వాటిలో సరికాని జత ఏది?**

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి సరికావు 4) ఎ, బి సరైనవి

32. నైరుతి రుతుపవనాల వల్ల అధిక వర్షపాతం సంభవించే ప్రాంతం

1) ఉత్తర తెలంగాణ 2) దక్షిణ తెలంగాణ 3) తూర్పు తెలంగాణ 4) పశ్చిమ తెలంగాణ

33. రాఖీ గుట్టలు తెలంగాణలో ఎక్కడ ఉన్నాయి?

1) ఆదిలాబాద్ 2) కరీంనగర్ 3) వరంగల్ 4) ఖమ్మం

34. 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధిక జనసాంద్రత ఉన్న జిల్లాల్లో మొదటిది హైదరాబాద్ అయితే రెండో జిల్లా ఏది?

1) మెదక్ 2) ఆదిలాబాద్ 3) రంగారెడ్డి 4) మహబూబ్‌నగర్

35. కిందివాటిలో ఇనుపధాతు గనులతో సంబంధం లేనిది ఏది?

1) బాదంపహార్ - ఒడిశా 2) బైలదిల్లా - ఛత్తీస్‌గఢ్

3) హుట్టి - కర్ణాటక 4) ఓబులాపురం - ఆంధ్రప్రదేశ్

36. కిందివాటిలో గోదావరి నది ఉపనది కానిది

1) మానేరు 2) కడెం 3) దిండి 4) సీలేరు

**37.** కిందివాటిలో 'మేఘాల రాజు' అని వేటికి పేరు?

1) సిర్రో క్యుములస్ 2) నింబోస్ట్రాటస్

3) క్యుములస్ 4) క్యుములోనింబస్

**38.** 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో స్త్రీల అక్షరాస్యత శాతం ఎంత?

1) 64.6% 2) 80.9% 3) 73.2% 4) 59.4%

**39.** భారతదేశంలో చెరకు ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం

1) ఉత్తర్‌ప్రదేశ్ 2) తమిళనాడు 3) మహారాష్ట్ర 4) గుజరాత్

**40.** కిందివాటిలో సరి కాని జతను గుర్తించండి.

1) పింక్ రివల్యూషన్ - రొయ్యల ఉత్పత్తి 2) సిల్వర్ రివల్యూషన్ - పండ్ల ఉత్పత్తి

3) గ్రే రివల్యూషన్ - ఉన్ని ఉత్పత్తి 4) ఎల్లో రివల్యూషన్ - నూనె గింజల ఉత్పత్తి

**41.** గోదావరి నది తెలంగాణలోని ఏ ప్రాంతంలో ప్రవేశిస్తుంది?

1) ముక్తల్ 2) వాడపల్లి 3) సంగం 4) బాసర

**42.** కిందివాటిలో భూపాతాలకు ప్రధాన కారణాలు

1) శిలాశైథిల్యం 2) వన నిర్మూలన 3) మంచు కరగడం 4) అన్నీ

**43.** తెలంగాణలో శనగలను ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న జిల్లా

1) మహబూబ్‌నగర్ 2) నిజామాబాద్ 3) వరంగల్ 4) ఖమ్మం

**44.** తెలంగాణ రాష్ట్రంలో సంచార రైతుబజార్లు ఉన్న ప్రాంతం

1) వరంగల్ 2) హైదరాబాద్

3) సికింద్రాబాద్ 4) హైదరాబాద్, సికింద్రాబాద్

**45.** నిరుద్యోగితను అంచనా వేయడానికి నాలుగో పంచవర్ష ప్రణాళికా కాలంలో నియమించిన కమిటీ

1) మహలనోబిస్ 2) భగవతి 3) దత్ 4) దంత్‌వాలా

**46.** నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడిని ఎవరు నియమిస్తారు?

1) లోక్‌సభ స్పీకర్ 2) రాష్ట్రపతి

3) ప్రధానమంత్రి 4) నీతి ఆయోగ్ అధ్యక్షుడు

**47.** నిజాం సొంత ఖర్చుల కోసం ఉద్దేశించిన భూమి లేదా గ్రామాలను ఏమని పిలిచేవారు?

1) జాగీరు 2) ఇనామ్ 3) సర్ఫేఖాస్ 4) అన్నీ

**48.** కిందివాటిలో సుస్థిరాభివృద్ధిలో భాగమైన అంశం?

1) పర్యావరణం 2) సమాజం 3) ఆర్థిక వ్యవస్థ 4) అన్నీ

**49.** "సైసై గోపాలరెడ్డీ నీవు నిలిచావు ప్రాణాలొడ్డి!" అంటూ స్మృతి గీతాలు రాసినవారు?

1) సుద్దాల హనుమంతు 2) తిరునగరి రామాంజనేయులు

3) దాశరథి 4) కాళోజి

**50.** 'సింహగర్జన' అనే పోరాట నవలను రాసినవారు ఎవరు?

1) లక్ష్మీకాంత్ మోహన్ 2) శివరామకృష్ణ 3) ఆళ్వారు స్వామి 4) రామ్మోహనరావు

**51.** 'చార్మినార్' కథలు పేరుతో పోరాట కథలను రాసినవారు

1) పొట్లపల్లి రామారావు 2) నెల్లూరి కేశవస్వామి 3) వెంకట రామారావు 4) సి.నారాయణ రెడ్డి

**52.** 'చిత్ర భారతం'ను రచించిన చరిగొండ ధర్మన ఎవరి కాలానికి చెందినవాడు?

1) కుతుబ్‌షాహీలు 2) కాకతీయులు 3) శాతవాహనులు 4) విష్ణుకుండినులు

**53.** తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా చిలుకూరులో 2015 జులై 3న ప్రారంభమైన పథకం

1) తెలంగాణ హరితహారం 2) జలహారం 3) మిషన్ కాకతీయ 4) ఆరోగ్య లక్ష్మి

**54.** గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం

1) కళ్యాణ లక్ష్మి 2) ఆరోగ్య లక్ష్మి 3) సుకన్య యోజన 4) ఏదీకాదు

**55.** 'గ్రామజ్యోతి' పథకం ద్వారా సాధించాల్సిన లక్ష్యాల్లో లేనిది?

1) బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన 2) రోడ్లు, వీధి దీపాల నిర్వహణ

3) బాల్య వివాహాల నిర్మూలన 4) వ్యవసాయ విత్తనాల పంపిణీ

**56.** 'ఖాసీ' అనే గిరిజన తెగ నివసించే రాష్ట్రం

1) మేఘాలయ 2) అసోం 3) త్రిపుర 4) మిజోరం

**57.** 2011 జనాభా లెక్కల (సవరించిన) ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని హిందువుల శాతం

1) 88.05% 2) 85.09% 3) 12.69% 4) 72.67%

**58.** తెలంగాణలోని ఏ ప్రాంతం వజ్ర పరిశ్రమకు పేరుగాంచినది?

1) బాసర 2) నల్గొండ 3) భద్రాచలం 4) గోల్కొండ

**59.** దేవాలయాల్లో ఉపయోగించే పూజా సామగ్రి (కంచు గంటలు, పళ్లాలు, పాత్రలు) తయారుచేసే కళాకారులు తెలంగాణలో ఎక్కడ ఉన్నారు?

1) పానగల్లు 2) నిర్మల్ 3) ఓరుగల్లు 4) ఇందూరు

**60.** బీడీ పరిశ్రమ దక్కన్‌లో హైదరాబాద్‌కి ఏ రాష్ట్రం నుంచి వచ్చింది?

1) కర్ణాటక 2) మహారాష్ట్ర 3) రాజస్థాన్ 4) తమిళనాడు

**61.** కాకతీయ రాజుల్లో 'కేసముద్రం' చెరువును తవ్వించినవారు ఎవరు?

1) రుద్రదేవుడు 2) మొదటి ప్రోలరాజు

3) గణపతి దేవుడు 4) రుద్రమదేవి

**62.** శాతవాహనుల కాలంలో రైతులు తాము పండించిన పంటలో రాజుకు చెల్లించే భాగాన్ని ఏమనేవారు?

1) బలి 2) దయామేయం 3) శిస్తు 4) సుంకం

**63.** చాళుక్యుల కాలంలో తెలంగాణ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రం

1) ఆలంపూర్ 2) శ్రీశైలం 3) కాళేశ్వరం 4) వేములవాడ

**64.** శాతవాహనుల కాలం నాటి శాసనాల ఆధారంగా వృత్తులవారీ పేర్లకు సంబంధించి సరికాని జతను గుర్తించండి.

1) హాలికులు - రైతులు 2) సెరీలు - వడ్రంగులు

3) కొలికులు - నేతపనివారు 4) కలరికలు - కుమ్మరి పనివారు

**65.** కేయూర బాహుచరిత్రను రచించినవారు

1) మంచెన 2) నన్నెచోడుడు

3) గోన బుద్ధారెడ్డి 4) వినుకొండ వల్లభామాత్యుడు

**66.** కింది దేవాలయాల్లో ఏది మొదటి జైన దేవాలయంగా ఉండేది?

1) రామప్ప దేవాలయం 2) స్వయంభు దేవాలయం

3) నేలశంభువు దేవాలయం 4) పద్మాక్షి దేవాలయం

**67.** కాకతీయుల కాలం నాటి రాజభాష ఏది?

1) తెలుగు 2) ప్రాకృతం 3) సంస్కృతం 4) పాళీ

**68.** 'పవిత్ర పర్వతం' అని ఏ పర్వతాన్ని పిలుస్తారు?

1) కొటపాక్సీ 2) లస్కర్ 3) కిలిమంజారో 4) ఫ్యూజియామా

**69.** కిందివాటిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ బిరుదు కానిది ఏది?

1) ఉక్కు మనిషి 2) ఇండియన్ బిస్మార్క్

3) ఇండియన్ హెర్క్యులస్ 4) బార్డోలి వీరుడు

**70.** 'ఆప్తల్మాలజీ' అంటే ఏమిటి?

1) కన్ను, కంటికి సంబంధించిన వ్యాధులపై అధ్యయనం చేసే శాస్త్రం

2) గర్భధారణ, పిల్లల పుట్టుక లాంటి వాటిపై అధ్యయనం చేసే శాస్త్రం

3) శరీరంలో రోగ నిరోధక శక్తి, సంబంధిత అంశాలను అధ్యయనం చేసే శాస్త్రం

4) నరాలకు సంబంధించిన వ్యాధులపై అధ్యయనం చేసే శాస్త్రం

**71.** కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థ (సెంట్రల్ ఫుడ్ అండ్ టెక్నలాజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) ఎక్కడ ఉంది?

1) పుణె 2) జాదవ్‌పూర్ 3) లక్నో 4) మైసూర్

**72.** కిందివాటిలో 'గన్ పౌడర్'ను రూపొందించినవారు ఎవరు?

1) అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ 3) రోజర్ బేకన్ 4) ఆల్ఫ్రెడ్ నోబెల్

**73.** పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?

1) ఏప్రిల్ 27 2) ఏప్రిల్ 30 3) మే 3 4) మే 7

**74.** 'ఆపరేషన్ గ్రీన్ హంట్' దేనికి సంబంధించింది?

1) పేదరిక నిర్మూలన 2) అవినీతి నిర్మూలన

3) మావోయిస్టుల ఏరివేత 4) అడవుల పెంపకం

**75.** కిందివాటిలో దేశీయంగా రూపొందించిన మొదటి జలాంతర్గామి ఏది?

1) ఐఎన్ఎస్ చక్ర 2) ఐఎన్ఎస్ షల్కి

3) ఐఎన్ఎస్ విప్రల్ 4) ఐఎన్ఎస్ విపుల్

**76.** CDMAను విస్తరించండి.

1) Central Disaster Maintenance Act

2) Central Diary Management Agency

3) Code Division Multiple Access

4) Central Development Maintenance Authority

**77.** కింద పేర్కొన్న ప్రముఖులను వారికి పేరు తెచ్చిన రంగాలతో సరిగా జతపరచండి.

| | |
|---|---|
| 1) రవివర్మ | ఎ) ఆధునిక కళ |
| 2) అమృతాషెర్గిల్ | బి) సంగీతం |
| 3) జెమినీరాయ్ | సి) పెయింటింగ్ |
| 4) రవిశంకర్ | డి) చిత్రకళ |

1) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి 2) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి 3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 4) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**78.** శుద్ధి (హిందువులు కాని వారిని హిందూ మతంలోకి మార్చడం) ఉద్యమాన్ని ఎవరు ప్రారంభించారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి దయానంద సరస్వతి
3) రాజారామ్మోహన్ రాయ్ 4) రామానుజచార్యులు

**79.** భారతదేశంలో వితంతు పునర్వివాహాలను చట్టబద్ధం చేయడానికి మొదట కృషి చేసినవారు
1) పండిట్ రమాబాయ్ 2) కె.నటరాజన్
3) మహర్షి కార్వే 4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

**80.** భారత ప్రభుత్వ చట్టం 1935 ప్రధాన లక్షణం ఏమిటి?
1) కేంద్రంలో సమాఖ్య ప్రభుత్వం 2) కేంద్రంలో ఏకకేంద్ర ప్రభుత్వం
3) కేంద్రంలో తాత్కాలిక భారత ప్రభుత్వం 4) ఏదీకాదు

**81.** ఏ ఉద్యమం సందర్భంగా బ్రిటిష్‌వారు లాలాలజపతిరాయ్‌పై దౌర్జన్యం చేశారు?
1) ఉప్పు సత్యాగ్రహం 2) శాసనోల్లంఘన ఉద్యమం
3) ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటం 4) సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా నిరసన

**82.** భారతదేశంలో బ్రిటిష్‌వారు నిర్మించిన మొదటి ఫోర్ట్ ఏది?
1) హుగ్లీ 2) సెయింట్ జార్జ్ 3) ఆగ్రా కోట 4) మద్రాస్ ఫోర్ట్

**83.** భారతదేశంలో ఎవరి కాలంలో తంతి తపాలా వ్యవస్థను ప్రవేశపెట్టారు?
1) కారన్‌వాలీస్ 2) డల్హౌసీ 3) హార్డింగ్ 4) కానింగ్

**84.** నాథులా కనుమ ఎక్కడ ఉంది?
1) సిక్కిం 2) భూటాన్ 3) అరుణాచల్‌ప్రదేశ్ 4) జమ్మూకశ్మీర్

**85.** ఏ చట్టం ద్వారా ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలను కేటాయించారు?
1) 1909 ఇండియన్ కౌన్సిల్స్ చట్టం 2) 1919 ఇండియన్ కౌన్సిల్స్ చట్టం
3) 1861 ఇండియన్ కౌన్సిల్స్ చట్టం 4) 1892 ఇండియన్ కౌన్సిల్స్ చట్టం

**86.** రాజ్యాంగ పీఠికకు ఏ సవరణ ద్వారా సవరణ చేశారు?
1) 35వ సవరణ 2) 42వ సవరణ 3) 44వ సవరణ 4) 45వ సవరణ

**87.** ఏ నిబంధన ద్వారా సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులను పరిరక్షించడానికి రిట్‌లు జారీ చేస్తుంది?
1) 26వ నిబంధన 2) 32వ నిబంధన 3) 30వ నిబంధన 4) 29వ నిబంధన

**88.** ప్రస్తుతం రాజ్యాంగంలో ఎన్ని ప్రాథమిక విధులు ఉన్నాయి?
1) 10 2) 11 3) 12 4) 14

**89.** లోక్‌సభ మొదటి స్పీకర్ ఎవరు?
1) మీరాకుమార్ 2) సర్వేపల్లి రాధాకృష్ణన్
3) బలరాం జక్కర్ 4) జి.వి.మౌలాంకర్

**90.** హైడ్రాలిక్ లిఫ్టులు ఏ సూత్రంపై పని చేస్తాయి?
1) బాయిల్ 2) బెర్నౌలి 3) పాస్కల్ 4) ఆర్కిమెడిస్

**91.** పదార్థ కదలికల ద్వారా ఉష్ణప్రసారం జరిగే పద్ధతి
1) వికిరణం 2) వహనం 3) సంవహనం 4) ఏదీకాదు

**92.** కాలాన్ని అత్యంత కచ్చితంగా కొలవడానికి ఉపయోగించే గడియారం?

1) పరమాణు గడియారం 2) లోలక గడియారం

3) నీడ గడియారం 4) క్వార్ట్జ్ గడియారం

**93.** బంగారాన్ని కరిగించడానికి స్వర్ణకారులు ఉపయోగించేది

1) హైపో 2) హైడ్రోక్లోరికామ్లం 3) నత్రికామ్లం 4) ఆక్వారిజియా

**94.** కణంలో శక్తిని ఉత్పత్తి చేసేది

1) మైటోకాండ్రియా 2) రిక్తిక 3) న్యూక్లియస్ 4) క్లోరోప్లాస్ట్

**95.** మొక్క ఏ భాగం నుంచి పసుపు లభిస్తుంది?

1) కాండం 2) వేరు 3) పుష్పం 4) ఫలం

**96.** కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధి

1) కలరా 2) టైఫాయిడ్ 3) కోరింత దగ్గు 4) అన్నీ

**97.** 'నాగోబా' జాతర తెలంగాణలో ఏ జిల్లాలో ప్రసిద్ధి చెందింది?

1) కరీంనగర్ 2) ఆదిలాబాద్ 3) వరంగల్ 4) మహబూబ్‌నగర్

**98.** ప్రస్తుత ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు

1) సిన్హా 2) మోర్సి 3) మైఖేల్ జాన్ 4) జిమ్‌యాంగ్ కిమ్

**99.** 2018 సాకర్ ప్రపంచ కప్ పోటీల మస్కట్

1) తోడేలు 2) ఆర్మిడిల్లో 3) నగొయా 4) ప్యూమా

**100.** దేశంలో సంచార ఏటీఎంను ప్రారంభించిన మొదటి రాష్ట్రం

1) ఉత్తర్‌ప్రదేశ్ 2) పంజాబ్ 3) మహారాష్ట్ర 4) తెలంగాణ

## సమాధానాలు

**1-1; 2-3; 3-3; 4-2; 5-1; 6-3; 7-1; 8-1; 9-1; 10-1; 11-4; 12-2; 13-3; 14-1; 15-4; 16-4; 17-2; 18-3; 19-2; 20-4; 21-1; 22-2; 23-2; 24-4; 25-3; 26-3; 27-1; 28-2; 29-1; 30-3; 31-1; 32-1; 33-2; 34-3; 35-3; 36-3; 37-4; 38-1; 39-1; 40-2; 41-4; 42-4; 43-2; 44-4; 45-2; 46-3; 47-3; 48-4; 49-2; 50-1; 51-2; 52-1; 53-1; 54-2; 55-4; 56-1; 57-2; 58-4; 59-1; 60-1; 61-2; 62-2; 63-4; 64-2; 65-1; 66-4; 67-3; 68-4; 69-3; 70-1; 71-4; 72-3; 73-3; 74-3; 75-2; 76-3; 77-1; 78-2; 79-4; 80-1; 81-4; 82-2; 83-2; 84-1; 85-1; 86-2; 87-2; 88-2; 89-4; 90-3; 91-3; 92-1; 93-4; 94-1; 95-1; 96-4; 97-2; 98-4; 99-1; 100-3.**

(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞ కాంపిటీటివ్ స్టడీ సర్కిల్‌కు చెందిన నిపుణులు రూపొందించారు)

www.eenadupratibha.net
www.eenadupratibha.net